క్లుప్తంగా

జేవీఆర్ డిస్పెన్సరీలో ఏసీ ఏర్పాటు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ డిస్పెన్సరీలో గురువారం సింగరేణి అధికారులు ఏసీ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ ఉపేంద్రాచారి మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యాన జీఎం జక్కం రమేష్‌కు మెమోరాండం అందజేశారు. దీంతో జీఎం స్పందించి అధికారులను ఆదేశించగా.. డిస్పెన్సరీలో ఏసీని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ ఇన్‌చార్జ్ ఫిట్ సెక్రటరీ క్రాంతికుమార్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు బి.రమేష్‌బాబు, చెన్నకేశవరావు, మాధవరెడ్డి, శ్రీనివాసరావు, మురళీ, యూసఫ్, అశ్వత్, కోన వెంకటేశ్వర్లు, అఖిల్, బాలాజీ, నాగప్రకాష్, ఐవీ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భీమవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, యరమల శ్రీనివాస రెడ్డి, అనుమోలు కృష్ణారావు, కంచర్ల వెంకట నర్సయ్య, కోటపాటి పాండురంగారావు, యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్, నందిగం ప్రభాకర్, రమేష్, దేవదాసు, ప్రసాద్, నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా ప్రభావతి


నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రభావతి రెడ్డి

ఏన్కూరు: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొప్పుల ప్రభావతి రెడ్డి ఎన్నికయ్యారు. ఖమ్మంలో సంజీవరెడ్డి భవన్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

భట్టి కోలుకోవాలని పూజలు

కల్లూరు: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క త్వరగా కోలుకోవాలని గురువారం కల్లూరులోని శ్రీ సాయి ధ్యాన మందిరంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు బ్రహ్మరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు ఎలమరెడ్డి వెంకటరెడ్డి, పెనుగొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ: మండలంలోని బాలపేట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి తల్లాడ ఎంపీపీ శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎస్‌డీఎఫ్ నిధులు రూ.4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారావు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తిని ఢీకొట్టిన బైక్.. ముగ్గురికి తీవ్ర గాయాలు

సత్తుపల్లిటౌన్: రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని అతివేగంగా వస్తున్న బైక్ ఢీకొట్టడంతో ముగ్గురుకి తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి ఎన్టీఆర్‌నగర్ వైపు గురువారం సాయంత్రం బైక్‌పై బేతుపల్లికి చెందిన డిగ్రీ విద్యార్థులు మల్లవరపు కార్తీక్, సాధు శివరామ్‌లు వేగంగా వస్తున్నారు. ఈక్రమంలో రవాణాశాఖ కార్యాలయం ఎదుట రోడ్డు దాటుతున్న బుగ్గపాడుకు చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ పానుగంటి చెన్నారావును ఢీ కొట్టారు. దీంతో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రికి ఆపై ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.


సత్తుపల్లిరూరల్: గంగారం బెటాలియన్‌లో అమరులకు నివాళులర్పిస్తున్న కమాండెంట్ జమీల్‌పాషా


వైరా: అమర వీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, చైర్మన్ జైపాల్, తదితరులు


మధిర: అమర వీరులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరుల త్యాగం మరువలేనిది

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసిన ఎందరో అమర వీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమరవీరుల దినోత్సవాన్ని అన్ని మండలాల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు అమరుల స్తూపాలు, చిత్రపటాలతో పాటుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తదితరులు


ఎర్రుపాలెం: అమరవీరులకు నివాళి అర్పిస్తున్న ఎంపీపీ శిరీష, అధికారులు


ఏన్కూరు: సమావేశంలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కొణిజర్ల: నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ మధు, ప్రజా ప్రతినిధులు, అధికారులు


వేంసూరు: కందుకూరులో..


బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో..


కల్లూరు: గురుకుల పాఠశాలలో..


చింతకాని: మండల పరిషత్ కార్యాలయంలో..


కల్లూరురూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ రఘు


ముదిగొండ: మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్

'కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రం'


తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

బోనకల్: కార్పొరేట్, పెట్టుబడుదారులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తూ సంక్షేమాన్ని మరచిందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలడుగు బాస్కర్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రమణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబానీ, ఆధానీలకు రూ.13 లక్షల కోట్ల దేశసంపదను కట్టబెట్టెందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ప్రకటించిన రూ.3లక్షలు ఇంటి బేస్‌మెంట్ కట్టుకోవడానికి కూడా సరిపోవన్నారు. కనీసం రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఎంపీపీ సౌభాగ్యం, శ్రీను, పంతు, సురేష్, నరేష్, ఎంపీటీసీ రాద తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

కల్లూరు/ఏన్కూరు: కల్లూరు మండలానికి చెందిన ఐదుగురి విద్యార్థులకు నవోదయలో సీట్లు సాధించారు. బుధవారం రాత్రి వెల్లడైన నవోదయ ఫలితాల్లో కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన కత్తి హేమంత్, జీడీబీపల్లికి చెందిన బొగ్గుల వాయుపుత్రారెడ్డి, రంగంబంజర్‌కు చెందిన కొండపనేని లితిఖ, ఎర్రగుంటకు చెందిన అగ్గి కుందన, చిన్నకోరుకొండికి చెందిన తోట నిహాల్‌శేషు, ఏన్కూరుకు చెందిన కొత్తపల్లి నాగప్రవీణ్‌లు సీట్లు సాధించారు. ఈమేరకు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు. అదే విధంగా ఏకలవ్య మోడల్ స్కూల్‌కు పద్దం మనోహర్, ఆజ్మీరా షర్మిలలు ఎంపిక కాగా స్టేట్ సైనిక్ స్కూల్‌కు (కరీంనగర్, రుక్మాపూర్) మోదుగు ప్రవీణ్‌కుమార్ సీట్లు సాధించారు.


ఏన్కూరు: నాగప్రవీణ్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి

మూగ వ్యక్తిని అనాథాశ్రమానికి అప్పగింత


వ్యకిని ఆర్కే అనాథాశ్రమానికి అప్పగిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

మధిర: గుర్తుతెలియని మూగ వ్యక్తిని మధిరలోని ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమానికి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది గురువారం అప్పగించారు. గత కొన్ని రోజులుగా అరోగ్యం బాగాలేక ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన గుర్తుతెలియని మూగ వ్యక్తి సరైన తిండిలేక ఇబ్బంది పడుతున్నాడు. దీంతో ఆస్పత్రి డాక్టర్ దొర్నాల జ్యోతి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమానికి అప్పగించారు. దిక్కులేని వారికి తోడుగా ఉంటున్న ఆర్కే ఫౌండేషన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ అనీల్ కుమార్ తెలిపారు.

లక్ష్మీపురంలో విద్యుత్ అదాలత్

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం స్థానిక సర్పంచ్ శీలం రాధమ్మ అధ్యక్షతన విద్యుత్ అదాలత్‌ను నిర్వహించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ అదాలత్‌ను నిర్వహించినట్లు మధిర ఏడీఈ అనురాధ వివరించారు. పలువురు వినియోగదారులు సమస్యలను ఏడీఈ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారం దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, ఏఓ ప్రభాకర్, లైన్‌మేన్ మాధవ రెడ్డి ఉన్నారు.


వినియోగదారులతో మాట్లాడుతున్న ఏడీఈ అనురాధ

తెలంగాణ ఉద్యమ నాయకుడికి సన్మానం

తల్లాడ: తల్లాడలో గురువారం అమరుల దినోత్సవం ముగింపు సందర్భంగా గురువారం తెలంగాణ ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంఎసీ వైస్ చైర్మన్ భద్రరాజు, ఫారెస్ట్ రేంజర్ అరవింద్, ఈఓ ఉమ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

తల్లాడ: తల్లాడ రైతు వేదికలో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడుతూ.. ఎవరైనా అకస్మాత్తుగా అపస్మారక స్థితికి వెళ్లినప్పుడు వెంటనే సీపీఆర్ చేసినట్లైతే వారిని ప్రాణపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, ఏఓ తాజుద్దీన్, ఎంఈఓ దామోదరప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

తల్లాడ: మండలంలోని ముద్దునూరు, రామానుజవరం గ్రామాల్లో గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా కుర్నవల్లి సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి నారాయణ బౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుర్నవల్లిలో పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు వెంకట్‌లాల్, కోటారెడ్డి, రాము పాల్గొన్నారు.

పాఠశాలలకు నోట్‌బుక్స్ వితరణ


విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న నాగేశ్వరరావు

బోనకల్: మండలంలోని మోటమర్రి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గ్రామానికి చెందిన బోజెడ్ల నాగేశ్వరావు రూ.50 వేలు విలువ చేసే నోట్‌బుక్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షేక్.చాంద్‌పాషా, నందకుమార్, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ముమ్మాటికీ దగా ఉత్సవాలే..


సత్తుపల్లిలో జాతీయ రహదారిపై బైఠాయించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, నాయకులు


సత్తుపల్లిటౌన్: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మానవతారాయ్, తదితరులు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ముమ్మాటికీ దగా ఉత్సవాలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆరోపించారు. గురువారం సత్తుపల్లిలోని గుడిపాడులోని క్యాంప్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాలు, గృహలక్ష్మి, రూ.లక్ష రుణమాఫీ చేయకుండానే ఉత్సవాలను నిర్వహించడం ప్రజలను ధగా చేయడమేనన్నారు. అదే విధంగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కూడా హనుమాన్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయం నుంచి రింగ్ సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన సంభాని జాతీయ రహదారిపై భైఠాయించారు. ఈ క్రమంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనడంతో సీఐ కరుణాకర్ వారికి సర్ధి చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాలల్లో రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, ఐ.కృష్ణ, విజయ్‌బాబు, కాంతారావు, ఫజల్‌బాబా, ఏడుకొండలు, యోహాన్, ప్రసాద్, బాజీ, కలీల్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కాంగెస్ పార్టీ ఇన్‌చార్జ్ అయోధ్యరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షుడు శివవేణు, సాల్మన్‌రాజు, పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్, అప్పారావు, రఘుపతిరెడ్డి, రామిశెట్టి మనోహర్, సోమిరెడ్డి, ఎండీ మునవర్ హుస్సేన్ పాల్గొన్నారు.

వైరా/మధిర: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలోత్ రాందాస్ నాయక్, మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ క్రమంలో కొద్దిసేపు పోలీసులకు వారికి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం వారు వైరా, మధిర తహసీల్దార్లు అరుణ, కృష్ణ లకు వినతిపత్రాలు అదించారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి దానియేలు, శీలం వెంకట నర్సిరెడ్డి, ఐదు మండలాల కాంగ్రెస్ మండలాధ్యక్షులు, మధిరలో కాంగ్రెస్ నాయకులు వేణు, మిరియాల వెంకటరమణ, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, మున్సిపాలిటీ కౌన్సిలర్ ధనికుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు చంటి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైరా: తహసీల్దార్ అరుణకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు


మధిర: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భాగ్యనగర్‌తండాలో గ్రంథాలయం ప్రారంభం


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శంకుతల

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్‌తండా గ్రామంలో గ్రంథాలయాన్ని ఎంపీపీ మాలోత్ శంకుతల గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రాథాలయం అంటే దేవాలయంతో సమానమని, విద్యార్థులు ఈ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎస్సై రామారావు, ఎంపీటీసీ ఈశ్వరిభాయ్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోట పరిశీలన


మామిడి తోటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

చింతకాని: మండల పరిధిలోని వందనం గ్రామంలో షేక్ బాబు అనే రైతుకు చెందిన రెండెకరాల మామిడి తోట గత రెండు రోజుల క్రితం దగ్ధమవగా.. గురవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తోట దగ్ధమైందని, ప్రభుత్వం రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి, సీఐటీయూ జిల్లా నాయకులు గోపాల్, సీపీఎం మండల నాయకులు మాదినేని రవి, రాచబంటి రాము, సారిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కల్లూరురూరల్: మండలంలోని పడమరలోకవరం పంచాయతీలో గురువారం ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ కల్యాణపు కొండల్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వరావు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గత నెల రోజులుగా సర్పంచ్ తన సొంత నిధులతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు.

దాతలకు, పంచాయతీ సిబ్బందికి సన్మానం

తల్లాడ: తల్లాడ మేజర్ పంచాయతీ అభివృద్ధికి సహరించిన దాతలు, పంచాయతీ సిబ్బందిని గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. వైకుంఠ రథం, స్వీపింగ్ మిషన్, ఫ్రీజర్ బాక్స్, ఇన్వర్టర్ ఇచ్చిన దాతలతో పాటుగా పంచాయతీ సిబ్బందిని, సర్పంచ్, ఈఓను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంఈఓ దామోదరప్రసాద్, ఎంపీఓ శ్రీదేవి, ఎంపీటీసీలు రఘుపతిరెడ్డి, తిరుమలాదేవి, తులిశమ్మ, జనార్ధన్‌రెడ్డి, వీరమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

వేంసూరు/సత్తుపల్లిటౌన్: మండలంలోని కల్లురుగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి, వేంసూరు మండలాల శాఖ ఉపాధ్యక్షుడు వనమారెడ్డి సత్యనారాయణరెడ్డి(64) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, భద్రుద్దీన్, వనమారెడ్డి చెంచిరెడ్డి, అద్దంకి వెంకటరత్నం, ప్రకాశరావు, వెంకటాచార్యులు, మధుసూదన్‌రాజు, బోడేపూడి బాబు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం

ప్రధాని నరేంద్ర మోదీ పాలన తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గురువారం పలు మండలాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోదీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా పాలన సాగిస్తుందని వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిరూరల్: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు


మధిర: ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు


వైరారూరల్: రెబ్బవరం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు